ఘనంగా అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ర్యాలీ

క్యాండిల్ వెలిగించి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్, జిల్లా వైద్యఆరోగ్య అధికారిణి పద్మావతి

పుట్టపర్తిక్రైమ్ మే 15(ప్రభ న్యూస్): శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ బసంత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి తో మరణించిన వారిని స్మరించుకోవడం తో పాటు, హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం, హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షతను రూపుమాపడం, నిర్మూలన కార్యక్రమాలను వేగవంతం చేయడం. హెచ్ఐవి నిర్ధారణ అయిన వారందరూ దగ్గరలోని ఏ ఆర్ టి కేంద్రంలో పేరు నమోదు చేసుకుని క్రమం తప్పకుండా మందులు వాడడం ద్వారా జీవితకాలాన్ని పెంపొందించుకోవడంతో పాటు జీవించినంత కాలం సంతోషమైన జీవనం గడిపే అవకాశం ఉంటుంది. జిల్లాలోని కదిరి ఏరియా ఆసుపత్రి మరియు బత్తలపల్లి ఆర్డిటి ఆస్పత్రిలోగల కేంద్రాల్లో ఎయిడ్స్ చికిత్సకు అవసరమైన మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. వీటితో పాటు ఏ ఆర్ టి కేంద్రాలకు రావాల్సిన అవసరం లేని వారికి హిందూపురం ,పెను గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న లింకు ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఎయిడ్స్ మందులు ఉచితంగాపంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ అయినవారు 15127 మంది కాగా, ట్రీట్మెంట్ కొరకు ఏ ఆర్ టి కేంద్రాల్లో నమోదు అయిన వారు 11776 మంది. హెచ్ఐవి ట్రీట్మెంట్ అవసరమై మందులు వాడేవారు 9959 కాగా, ఏ ఆర్ టి కేంద్రంలో క్రమం తప్పకుండా మందులు తీసుకుంటున్న వారు 6501 మంది ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తో పాటు ఆర్డీవో భాగ్యరేఖ జిల్లా లావైద్య ఆరోగ్య అధికారి మరియుసిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి

పెనుకొండ, హిందూపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న జనజాగృతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది

పెనుకొండ, డిసెంబరు 1: ఎయిడ్స్ రహిత సమాజస్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీనియర్ సివిల్‌జడ్జి శంకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం జనజాగృతి స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌డేను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మండల న్యాయసేవ అధికార సంస్థ స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు తహసీల్దార్ నాగరాజు, పోలీస్ అధికారులు, వైద్యులు రోహిత్‌కుమార్, వారి సిబ్బంది ఆశ వర్కర్లు జనజాగృతి ప్రాజెక్ట్ మేనేజర్ ప్రకాశ్, అంజనేయులు, హరిత, ఏఎన్ఎంలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం శంకర్‌రావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులేదని వ్యాధి సోకకుండా నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఎయిడ్స్ సోకకుండా యువతకు అవగాహన కల్పించాలని నిరాశ్రయులైన గ్రామీణులకు విద్యావంతులు వ్యాధిపట్ల అవగాహన కల్పించాలన్నారు. స్థానిక పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ దాసిలం రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రసాద్, అధ్యాపకులు వెన్నారెడ్డి, ఎన్ఎస్ఎస్ పీఓలు ఉమాదేవి, రంగనాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: ఎయిడ్స్ వ్యాధి బాధితులపట్ల సమాజంలో వివక్ష చూపరాదని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌రావు, సీఐ హమీద్‌ఖాన్ అన్నారు. బుధవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సూపరింటెండెంట్ శివకుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స్ బాధితుల పట్ల చిన్నచూపు చూడటం, అంటరానివారిగా దూరం పెట్టడం సరికాదన్నారు. ఎయిడ్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ రుక్మిణమ్మ, వైద్యులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ పేర్కొన్నారు. వైల్డ్ పంచ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో బుధవారం వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం జరిగింది. ముందుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆసుపత్రి నుంచి దిగువ బస్టాండు వరకు అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విజయ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జోనల్ సూపర్ వైజర్ వెంకట్, లింక్ వర్కర్స్ హరి, బాబు, శ్రీలేఖ, సీహెచ్ఓ కుమార్‌రెడ్డి, పీహెచ్ఎన్ భారతి, సూపర్ వైజర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిరటౌన్: ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మడకశిర పట్టణంలో ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బదిర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన కోసం పక్కాగా కృషి చేసి నిర్మూలన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈసందర్భంగా అమరాపురం బస్టాండు ఆవరణంలో మానవ హారంగా ఏర్పడి ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు శశికళ, సతీష్‌కుమార్, ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ అశ్వత్థనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మడకశిర అర్బన్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ కళాశాలలో ప్రిన్సిపాల్ సీసుజాత, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎస్‌శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ [illegible] కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, కారణాలు, నివారణ చర్యలపై తెలియజేశారు. ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ఒకేషనల్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే [illegible] అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ డీ.మంజునాథ్, ఒకేషనల్ అధ్యాపకులు అమృతరాజ్, మురళీ విద్యార్థులు పాల్గొన్నారు.

అగళి: మండల కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ సుందరయ్య ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం బస్టాండు ఆవరణంలో మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో డాక్టర్ శివానంద, సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, రిత్తమ్మ, ఎంపీహెచ్‌వి చంద్రప్ప, ల్యాబ్ టెక్నీషియన్ భూమన్‌నాయక్, ఆశా కార్యకర్త మహాలక్ష్మి ఉన్నారు.

ANDHRAJYOTHI

ఆంధ్రజ్యోతి

బుధవారం

06-03-201

పరస్పర సహకారంతోనే గ్రామాల అభివృద్ధి : డీపీ

సమావేశంలో మాట్లాడుతున్న డీపీ బలరాం

తనకల్లు : గ్రామీణ ప్రాంతాల్లో పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనజాగృతి సంస్థ అధ్యక్షుడు డి.పి. బలరాం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సంస్థ కార్యాలయంలో జరిగిన పరస్పర సహాయ సహకార సంఘం సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1964లో నాటి బ్రిటీష్ పాలకులు గ్రామాల అభివృద్ధి కోసం సహకార సంఘాలను ఏర్పాటు చేశారని, 2005లో ఈ చట్టానికి మరింత పదును పెడుతూ ప్రభుత్వ చట్టాన్ని సవరణ చేసినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులందరూ ఒక్కటిగా పరస్పర సహాయ సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని తద్వారా గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో రీసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న వరంగల్‌కు చెందిన స్వామి రావు మాట్లాడుతూ పరస్పర సహాయ సహకార సంఘాల చట్టాన్ని, చట్టంలోని లొసుగులను, సంఘంలోని డైరెక్టర్లు, అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పదవీ బాధ్యతలను, హక్కులను వివరించారు. కార్యక్రమంలో మండలంలోని గంగమ్మవంక, గంగసానివారిపల్లి నాబార్డు వాటర్‌షెడ్ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు , డైరెక్టర్లు, జనజాగృతి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి

ఈనాడు

శుక్రవారం 11 జులై 2014

నిధుల సద్వినియోగంతోనే ప్రగతి

నాబార్డు ఏజీఎం రవీంద్రప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు ఏజీఎం రవీంద్రప్రసాద్

మల్లిరెడ్డిపల్లి (తనకల్లు), న్యూస్‌టుడే: ప్రతి రైతు నాబార్డు ద్వారా నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఏజీఎం రవీంద్రప్రసాద్ తెలిపారు. గురువారం తనకల్లు మండలం మల్లిరెడ్డిపల్లిలో జనజాగృతి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్లపల్లి, పెద్దపల్లి వాటర్ షెడ్ పరిధిలో 500 మంది రైతులకు రూ. 40 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ రైతులకు భూ అభివృద్ధి పనులు, జీవనోపాదులు, వ్యాపారాలు, పాడి పశువుల పెంపకం తదితర కార్యక్రమాలకు నాబార్డు ద్వారా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటే జీవనోపాదికి డోకా ఉండదన్నారు. ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తమ బ్యాంకు పాడి రైతులు, విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులు ఇలా అన్ని వర్గాలకు అందుబాటులో ఉండి సేవలందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతా తెరవాలని సూచించారు. కార్యక్రమంలో జనజాగృతి సంస్థ అధ్యక్షుడు బలరాం, ఎంపీపీ బూక్యా లక్ష్మి, సర్పంచి పద్మావతి, గ్రామపెద్దలు ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌ను నివారిద్దాం

Published: Mon, 16 May 2022 01:26:19 IST

అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్

సం|| 93979 79750

కలెక్టర్ బసంతకుమార్

పుట్టపర్తి, మే 15: సమష్టిగా కృషి చేసి, ఎయిడ్స్‌ను నివారిద్దామని జిల్లా కలెక్టర్ బసంతకుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి వైద్యశాఖ ఆధ్వర్యంలో

ఎయిడ్స్ రోగులపై వివక్షత తగదు

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్, వైద్య ఆరోగ్య , సిబ్బంది

పుట్టపర్తి టౌన్: ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, రోగుల పట్ల వివక్ష చూపరాదని కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ బసంత్‌కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖపై ఉందన్నారు. హెచ్ఐవీ నిర్ధారణ అయిన వారు దగ్గర్లోని ఏఆర్‌టీ సెంటర్‌లో పేర్లు నమోదు చేసుకుని, చికిత్స పొందాలని ఆయన సూచించారు. ర్యాలీలో జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి పద్మావతి, ఆర్‌డీఓ భాగ్యరేఖ, డీపీఎంఓ కుళ్లాయప్ప, డాక్టర్ నాగరాజునాయక్, సీహెచ్ఓ నగేష్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి డీపీఎం వెంకటరత్నం, జన జాగృతి మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

1,2,3,4,5.. ర్యాంకులతో పాటు 600 పైగా సీట్లు సాధించిన సంస్థ

POLYCET APRJC

IIIT/RDT IIT FOUNDATION

తేజ రఘువీర టవర్స్, అనంతపురము

9948567527, 9490859421